
ჩემი ოჯახი და სამშობლო ყველაზე ძვირფასია



KABB 112B219

16/8/84

పాపసాబు మూటు

పైడిమూటు

'మహాకవి'

టి. పాపాసాహెబ్

1

ఉ॥ మానవతాగ్రధర్మమిల-మానవజాతిని చచ్చిపోయి హిం
సానిరతోగ్ర దానవత-సై వ్యరవిహార మొనర్చఁజొచ్చె, పా
పాణము గుండెలోనయిన కావ్యాద సౌరభముల్
గుబుల్కొనుం
గాని, అవేమికన్పడవు, క్రౌర్యముదప్పగ మానవాత్మలన్

టి. పాపాసాహెబ్

ప్రథమ ముద్రణ :
1000 ప్రతులు
1981



విశ్వనాథ ప్రింటింగ్ ప్రెస్
కమలానగర్ — అనంతపురం.

అంకితము

భీకర రక్తపాతోద్దామ ప్రత్యేక తెలంగాణోద్యమ దారుణ మానవ మారణ హోమవహ్నిలో తన సర్వస్వము పూర్ణా హుతిఁజేసి అఖిలాంధ్ర దేశముయొక్క 'సమగ్రతను', జాతి సమైక్యతను చెక్కుచెదరకుండ కాపాడి తెలంగాణాంధ్ర సోద రులలో 'ఉన్నతాశయపూరితాత్మీయతను' 'అవిచ్ఛిన్న విశ్వా సమును' 'సుపరిసన్న సుహృద్భావము' నెలకొల్పి 'ఆంధ్రజాతి ఔన్నత్య పతాకను,' భారతదేశ కీర్తి శిఖరాగ్రాలలోప్రతిష్ఠించిన 'ధీరోదారత్యాగమూర్తియు' యావదాంధ్ర పరిదేశాధినేత యయ్యును, పరిచండ తెలంగా ణోద్యమ పరిభంజనము ఉరవడిలో విజృంభించిన విద్వేష విషా భీల విదోరిహి కాలాహి విశృంఖలశక్తుల జుగుప్సాకరాకృత్యా చార చర్యలచే తన మహోత్కృష్ట వ్యక్తిత్వ పరిష్కృతి తీవ్రా ఘాతము కలిగినను, అగ్రనాయకత్వాలకు తలొగ్గకుండ చలించని నిగ్రహముతో ఎన్నో బ్రహ్మాస్త్రాలుదాగిన మందహాసముతోనే మందలించి వదలిన 'మానవతా పరిపుల్లాత్మౌన్నత్య దేదీప్య మాన దివ్యస్ఫూర్తియు' కులమతాలకు - రాగద్వేషాలకు అతీతుడై అఖిలాంధ్ర ప్రదేశములో 'అజాతశత్రుపుగా' పరిగ ణింపబడు 'సౌజన్య మాన్యమూర్తియు'నైన శ్రీ బ్రహ్మానంద

రెడ్డిగారి కంఠసీమలో యీ 'అనవద్య హృద్య శతపద్య శతపత్రి మాలను 'ఆదర మేదుర గౌరవభావముతో అచంచల భక్తివిశ్వాసాలతో అలంకరించుచున్నాడను. ఈమాల మా అవినాభావ అనుబంధానికి 'శాశ్వత సజీవ స్మృతిచిహ్నమై' భారత జాతీయ సంస్కృతీ సౌరభము, అవిరతము గుబాళించుతూ, భావితరాలలో నవచైతన్యము ఉత్తేజింపజేయు 'నిత్య నూత్న శక్తిగా' వెలయగలదని ఆశించుచున్నాడ. నా యాశ ఆశయమై, ఇలలో నెగడుతుందో నిరాశగా మిగిలిపోతుందో కాలమే నిరూపించాలి.

మాతృదేశసేవాపరాయణుడు

టి. పాపాసాహెబ్

ఆవేదనానివేదన

ఉ॥ భారతమాతకుం బ్రియము

పావన హైందవజాతి దైవమౌ
గౌరమబట్టి చంపితిను, కూ్రర
తురుష్కున కాంధ్రభాష మం
దార మరంద మాధురి తొనంకెడు
ముగ్ధమనోజ్ఞ భావనో
దార గభీరధీర కవితా పటిమ
మ్మెటులబ్బు నిస్పిరో!

అని, అభివృద్ధి నిరోధక స్వార్థోన్మాద విద్రోహిశక్తులు, నిరం తర దుర్భర వ్యధాసంక్షుభిత మదీయహృదయము, ఎత్తిపొడు పుల సుత్తిపోటులతో, జర్జరితము చేయుచుండ, అడుగడు గున, ఉద్భవితమయ్యే ఆవేదనోద్వేలావేశమును, కార్యా లోచనాశక్తి అణగార్చి ఓర్పునేర్పు రహితమహింప, మాతృ దేశాన్నత్యము, సౌభాగ్యము పెంపొందించు సాహిత్యసేవ చేయుచున్నాను. నిశాంతోద్దామ తమోనిదారిణ జగత్తును, చైతన్యోజ్వలము గావించుటకు, రవి, కవి - ఇద్దఱు సామ్య స్వామ్య సమన్వితులనుటలో ఎట్టి సందేహము లేదు. జాతి జీవనము, నూతన వికాసోజ్వలము గావించు, క్రాంతి కాంతి మయ కవిత్వము విశ్వజనీనము. కావ్యము విశ్వశ్రేయము.

కవి, విశ్వమానవుడు, కాన ఆతడు. రాగద్వేషాతీత త్యాగ
వేశ్రిమపూరిత పవిత్ర మానవతకు సంకేతముగ అలరార
వలయునను ధీరోదాత్తాశయముతో పశ్రితిఫలాపేక్ష-కర్తవ్య
నిర్వహణోపేక్ష. లేని, నిర్మల సేవాధర్మము జీవిత ధ్యేయ
ముగా విశ్వసించి, దార్ఢన్యోద్వేల హింసాచర్యాభీల దుష్ట
శక్తుల అత్యాచార పరంపరలను పశ్రితిఘటిస్తూ అందుకు పశ్రితి
ఫలముగా లభించు దుర్భర కష్టాలను, దుస్సహ బాధలను,
అనుభవిస్తూ హృదయావేదనను వెచ్చరిల్లజేయు పరాభవ
పరంపరలను భరిస్తూ, నిరాశా నిస్పృహలకు లోనుకాకుండ,

శా॥ అల్లాహో గ్భరటించు నిచ్చ
భగద్ధ్యానమ్ము గావించుచున్
ముల్లానైతిని అయ్యవారినయితిన్
యుష్మత్పదారాధనో
త్ఫుల్లస్వాంతముతోడ, దివ్య
కవనంబుల ధీరతం జెప్పితిన్
తల్లీ! ఆంధ్రసరస్వతీ!
కరుణరాదా, నన్ను కాపాడవా!

అని, అశాంతి ఉద్భ్రకావేదనతో, 'బాధోద్వేల భక్తితో'
భూతిగుండెలు సైతము జాలిగుండెలై ద్రవించునట్లు, ఆంధ్ర
భారతి అనుగ్రహము కోసము ఎలుగెత్తి ప్రార్థిస్తూ,

ఎడతెగకుండా జాలువారు, కన్నీటిసాళ్ళతో - అమె పాదాశ్ర
వింధముల అభిషేకిస్తూ, ఒక్కొక్క అక్షరమ్మానళ్ళు ఒక్కొక్క
వెత్తురుచుక్క నోడ్చుచు, కఠోరసత్యాలనే కావ్యవస్తువులుగ
స్వీకరించి, పీడితపర్పిల జీవితములను ,పర్తిబింబింపజేయు
పెక్కుకావ్యములను వ్రాసి, వెలుగులోనికి తోర్పినానుం
స్వార్థోన్మాద విద్రోహిశక్తుల ఉక్కుపాదాలక్రింద నలిగి
వాళనమైపోయే పీడిత పర్పజానీకమును, ఒక మహాశక్తిగా
సుసంఘటితము జేసి, నిద్రాణ పాషాణ జాతుల హృదయా
లను సైతము కదలించి కదనరంగానికి కవ్వించు మాతనో త్తేజ
పూరిత కవితా శంఖారావముతో, వారి నిస్తబ్ధ నీరస మాన
సాలలో, సజీవ చైతన్య స్ఫూర్తిని రగులించి ఆర్థిక సాంఘిక
స్వాతంత్ర్య సాధన దీక్షాకంకణధారుల జేసినానుం

మ॥ నవలా ! మాయయు ఆరనట్టి పసి
కూనన్ బొమ్మ్మనందాచి, పొర్పి
ద్దవునంచుం బనికేగుచో ! బుడుత
లమ్మా ! అకలే ! బువ్వబె
ట్టువె యంచాపగ బొంగుబట్టి, తడి
కంటంబెట్టు చాతల్లి యున్
అవలంబోయెడు దృశ్యముం
గనిన నీరైపోయె పాషాణముల్.

నా నిత్యనిజజీవితరంగములో, హృదయ విదారణ దారుణా

కారాలతో. అడుగడుగునా సాక్షాత్కారమయ్యే నికృష్ట కష్టదృశ్యాలలో ఇది ఒక మచ్చుతునక మాత్రమే: 'నీతి పరుని పెండ్లానికి పైనిండా పాతఅటికబట్టయు గతియుండద'ను విషయము నా జీవితానుభవములో ప్రతిసందర్భములో చవి చూచే చేదునిజము. నేటి అనాగరక స్వార్థోన్మాద సమాజములో, నిలువ నీడకుకూడ నోచుకోలేని విలువలేని, నీతిని నమ్ముకొని. నేడు నేను దుర్భర దారిద్ర్యబాధ అనుభవించుచున్నాను. నా జీవితమును. ఐశ్వర్యమయముజేసి, సుఖ సంతోషాలతో తులతూగజేసే, ఎన్నో ఆకర్షణీయ రాజకీయ అవకాశములు నా కుటీరద్వారములుతట్టి 'లోపలికివస్తామ'ని ఆర్థించినా, ఆశలకు లొంగని, ప్రలోభాలకు తలొగ్గని, నిర్వికార నిశ్చల మనస్సుతో, లోనికి రానీయకుండ వెనుకకు తరిమి నిరుపేద బ్రదుకును. నెమ్మదిగ ఈడ్చుక వచ్చు చున్నాను.

నేను పుట్టినప్పుడు, దురదృష్టములో బ్రహ్మదేవుడు 'పట్టా' ఇచ్చిన మూడుమూరల నేల తప్ప ప్రస్తుతము నాకు 'నా' యనునదేమియు లేదు. 'మానవుని' 'దైవమును,' నమ్ము కొని, కంటకావృతమైన నీతిపథమును ఎన్నుకొని, బలీయము లైనపరిస్థితులను, నిశ్చయముల విద్రోహశక్తులను లక్ష్యపెట్టకుండ చలించని ఆత్మవిశ్వాసముతో ఏ ప్రయత్నము చేసినా, విఫలము కావడముతప్ప సఫలముఅయ్యే భాగ్యరేఖకు నోచుకో

లేదు. 'ఆడినమాట తప్పరాదు' 'నీతిబాట వదలరాదు' అను అకుంఠితాత్మస్థైర్యధుర్యదీక్షా స్థిరనిశ్చయాల పునాదు అను, ఏ ప్రచండశక్తి కదలించలేకున్నను. పీడిత ప్రజాళి హృదయాలలో 'ఆనంద దీపావళి' వెలిగించి సహజీవనమును వెలయించి సమసమాజస్థాపనకు అంకురార్పణ గావించాలన్న నాఉవ్న తాశయము అడుగడుగునదెబ్బతినుచున్నది. ఏదైవము శాపప్రభావమో! ఏ మానవుని కోపప్రతాపమో! పచ్చగా కలకలలాడవలసిన, నా జీవితముమీద నిప్పులు కురియుచున్నది. అందుకే అనుభవజ్ఞులైన విజ్ఞులు, వన్ను 'శాపగ్రస్తుడని,' 'దైవోపహతుడ'ని పిలుస్తారు, సర్వకాల సర్వావస్థలయందు, ఋనుపగజ్జలతల్లి చల్లనిచూపు నామీద ప్రసరించుచుండుటచే. నా జీవితములో. 'శాంతి విశ్రాంతులు' కలఅవై పోయినప్పటికి, నమ్మిన ఆదర్శాలకే, బలియై పోయినానన్న సంతృప్తి మిగిలినది ఆ తృప్తియే, అశాంతి సంక్షోభిత దారుణజీవన సమరాగణములో అలసిపోయిన నన్ను ఇంకను బ్రతికించినది.

నా హృదయములో, 'రైతు' అన్నచో, ఆరాధ్య భావము. నిరంతరోన్మేషమై, నిగ్గుతేరుచుండును. నా హృదయ తంత్రులను చైతన్యోత్తేజిత నవభావనా వాయు తరంగాలు స్పృశిస్తే, రైతురాజు యొక్క 'స్వార్థరహిత సాహసోపేత త్యాగోన్నత జీవితగీతాలను విషాదామోద

స్వరాలతో ఆలాపించును. పిపీలికాది బ్రహ్మపర్యంత అనంత జీవరాశి జీవనాధారభూతుడైన రైతు వసుధైక కుటుంబి. నిజమనోలీన నిరతనిర్విదగ్ధశక్తి మరచి ఎల్లలోకము కుటుంబముగ దలచి, నిరంతరశ్రమకోర్చి, చెమటోడ్చి, ప్రకృతి భీభత్స వైపరీత్యాలను సహించి, అహోరాత్రాలు శ్రమించి, ఆపదార్త జీవకోటికి ఇంత భిక్ష పరిసాదించి, చింతలు వంతలు పాపే కర్షక ప్రభువును మించిన 'నిరన్నదాత'— 'ఆపద్బాంధవుడు' అవంత దిగంత విశ్రాంత భూమండలములో ఇంకొక్కడు లేడు. బీటలు వారిన బీడుపొలాలను సస్యశ్యామలములు గావించేది కర్షక శరీర సంతత నిస్స్రుత స్వేదజలప్రవంతులే, 'రైతు పర్వదేవతామయుడన్న భావముతో, అతని ధార్మిక సాంఘిక విప్లవాత్మక విశ్వజనీన మహత్తర త్యాగాలను, నా కావ్యాలలో అవకాశము ఉన్నచోటల్లా, భావితరాలవారికి ఆదర్శప్రాయములుగా అభివర్ణించినాను. అట్టి రైతు మహాభాగుని అభ్యుదయము కోసము. శ్రామిక కార్మిక ప్రజానీక సంక్షేమముకోసము, నా పర్వశక్తులు ధారనోసి, నిస్స్వార్థ నిర్విరామసేవ చేయాలన్న నా ధ్యేయమును కార్యరూపములోబెట్టి, సార్థకము గావించుటకు, రాజకీయరంగము నెన్నుకొని, శాసన సభా ప్రవేశమునకు పూనుకొన్నాను.

" పదవుల ప్రాపకమే లేనిదే, ప్రజాసేవ గావింప

సాధ్యముకాదా!" అని ప్రశ్నింపవచ్చును. అది ఎప్పుడు కూడ అచరణ సాధ్యము కాలేదు. ఎవరైన అవుతుంది అంటే అది కేవలము 'ఆత్మవంచనయే' కాగలదు. ధర్మము నాలుగు పాదాలపై నడచిన కృతయుగమునాడే, సాధ్యముకాకపోతే, ధర్మము చచ్చిపోయి నీతినిజాయితీలను గౌరవించి, మహత్వ స్ఫారవ్యక్తిత్వము విలువలను గుర్తించు, మనసులుగల త్యాగ పూరిత ప్రేమమూర్తులు కరవై పోయిన, ఈ రోజులలో ఎలా సాధ్యము కాగలదని భావిస్తారు!

నేటి రాజకీయాలు, కులవిషవలయా కులములై, నాబోటి దుర్బలకులమువానికి దుర్గమములై యొప్పుచున్నవి. ఆంధ్రదేశములో అధిక సంఖ్యాక రాజకీయోన్నత పదవులు, రెడ్లపైత్తనములో గుత్తస్వామ్యముగ చెల్లుబడియగుచున్నవి. రెడ్ల తరువాత, ఎన్నదగినది కమ్మకులము. ఈ రెండు అగ్ర కులాల ప్రాబల్య నిరంకుశ పాలనయే తెలుగునాడులో కొన్ని దశాబ్దాల కాలమునుండి కొనసాగుచున్నది. లోక మాన్యుడైన మహాత్ముని చలువవలన హరిజనులకు స్వేచ్ఛా వాయువులు పీల్చుకోదగిన సముచిత ప్రాతినిధ్యము లభిం చినది. కాని, తగుసంఖ్యలో విద్యావంతులుండియును, మాన సికముగ ఉన్నతస్థాయికి ఎదుగకపోవుటవలన వారు దానిని సద్వినియోగము చేసుకోలేక పోపుచున్నారు. ఇకపోతే, బలహీన వర్గాలగూర్చి ఆలోచించే దాతలే కరువైపోయినారు. ఐతే

నేమి సాహసించి, 1958 లో రాజకీయరంగ ప్రవేశము గావించినాను. మరుసటి సంవత్సరమే బాధ్యతాయుతమైన 'ప్రదేశ్ కాంగ్రెస్ సభ్యుడుగ' ఎన్నికయ్యి నాటినుండి 'పదునైదేండ్లు' అవిచ్ఛిన్నముగ కొనసాగినాను.

ఆ॥ వె॥ నేను అన్నమాట - నిలుపుకొంటాను, అం
టాను ఉన్నమాట - నాకు ధర్మ
భీతితప్ప ఎరని - భీతిలేదదుంకే
తప్పలేదు జగతి - తిప్పలెపుడు!

1961 లో నాటి అఖిల భారత కాంగ్రెసుకు అధ్యక్షుడైన శ్రీ సంజీవరెడ్డిగారికి ముఖ్యమంత్రియైన డి, సంజీవయ్య గారికి మధ్య ప్రదేశ్ కాంగ్రెస్ ఎన్నికల సంఘము పోరాటము హోరాహోరిగ జరిగినది. ఆ పోరాటానికి ప్రదేశ్ కాంగ్రెస్ సభ్యులు సైనికులు (ఓటర్లు) శ్రీ సంజీవయ్యవర్గ పరిమళులు గుత్తిలో బంగళాలో బసజేసి, నా పూజ్య మిత్రి వర్యుడైన న్యాయనాది ద్వారా నన్ను పిలిపించుకొని, 'నీ ఓటు శ్రీ సంజీవయ్యగారి నాయకత్వమునకు ఇమ్మని అడిగిరి; ఒక సందర్భములో, శ్రీ సంజీవయగారు కూడ అడిగినారు. అందరు అత్యంత ఆకర్షణీయ రాజకీయ అవకాశాలను, ఇంకేవో ఆశలను, ఎరజూపి ప్రలోభ పెట్టినారు. 'నీకు నమ్మకము కుదురుటకు, ముందుగ, ఒక అవకాశము సము

కూర్చి, నీచేతి కందించెదము. తదనంతరము మా సైనిక శిబిరములో చేరుము. ఎన్నికల తరువాత మిగిలిన మాటను నెరవేర్చుకొంటాము. నీవు అభిమానించు పరిముఖ న్యాయవాదికి, తగు సహాయము చేసెదము.' అని పలువిధాల బలవంతము జేసినారు, 'నా ఓటు ఏనాడో, శ్రీ సంజీవరెడ్డి నాయకత్వానికి మాట ఇచ్చినాను. ఇచ్చిన మాటను ప్రాణాలు పణముగా ఒడ్డియైన నిలబెట్టుకొంటాను. మీ ప్రలోభాలకు తలొగ్గేదిలేదు. ఎట్టి పరిస్థితులలోను, నేను 'అన్నమాట' తప్పడము అసంభవము.' అని, ఆణుమాత్రము ఆశపెట్టుకొనుటకు అవకాశము, లేకుండ, నిర్ద్వంద్వముగ నిష్కర్షగ చెప్పినాను. పాపము వారు నిరాశతో తిరిగిపోయినారు. తదనంతరము కలిసి కట్టుగా కాకుండా నాయకులు విడివిడిగా వచ్చి నా మనస్సును మార్చుటకు ప్రయత్నించినారు. నా బొందిలో తుది శ్వాస ఉన్నంతవరకు మాట తప్పేది కల్ల. నా నిర్ణయము తిరుగులేనిది. నా యాశయే పెట్టుకోవలద'ని ఖచ్చితముగ తెగజెప్పినాను.

ఈ వార్తవిన్న శ్రీ సంజీవరెడ్డిగారు పొందిన ఆనందానికి అవధులు లేకపోయినవి. ఈ సంఘటన జరిగిన తరువాత ఆయన ఎప్పుడైన ఇల్లూరికి వచ్చినప్పుడు నేను పోతే అంతస్థుల తరతమ భావము లేకుండ, ఆప్యాయతతో ఆదరించేవారు, నాటినుండి నాపట్ల, ఆయన అభిమానమును, విశ్వా

సమును సమున్నత స్థాయిలో పెంచుకొన్నారు. ఆ స్థాయి ఎంత ఉన్నతముగ ఎదిగినదంటే, కాంగ్రెస్ అధిష్ఠానవర్గ సమావేశములో శ్రీ సంజీవయ్యగారి తరపున అధిష్ఠానవర్గ సభ్యులైన, శ్రీ జగజీవన్ గారు నాకు వ్యతిరేకముగ కాంగ్రెస్ అభ్యర్థిత్వము విషయములో, ఏవేవో నిందారోపణలు చేస్తూ వాదించుచుండగా, శ్రీసంజీవరెడ్డిగారు జోక్యము గైకొని, 'ఆయ్యా! జగజీవన్ మహాశయా! రాయలసీమలో పరిత్యేకముగ మా అనంతపురము జిల్లా విషయాలు మీకేమి తెలుసు? తెలియని విషయాలు ఆవేశముతో మాట్లాడుతూ, ఎందుకు ప్రయాసపడుతారు? దయచేసి కూర్చోండి' అని గట్టిగ మందలించునంతదాక పోయినది. నరే! అ ఊపులో నాకు కాంగ్రెస్ టిక్కెట్టు యిచ్చివారు. ఎన్నికలలో నన్ను గెలిపించుటకు శక్తివంచన లేకుండ కృషిచేసినారు. బలీయమైన విధిప్రభావము, పరిస్థితుల ప్రాబల్యమువలను గైకొని నన్ను చుట్టుముట్టవలన కొలది తేడాతో ఓడిపోయినాను. కష్టాలు నా చుట్టు కమ్ముకొన్నవి.

అంతే, ఓడిపోయిన వానిగు వెలలకే ఆయనలో మార్పు వచ్చినది. నాపట్ల ఆయన పెంచుకొన్న అభిమాన మునకు కమ్మగుట్టిన, ఏ చీడపురుగో, ఆయన బుద్ధిని తొలచి నది. అది ఏకేమి తెలుసు! అందులో, కేవలము సమాజము ఆకర్షణకొరకు, అమాయిక ప్రజలను మభ్యపెట్టుటకు, అదే

పనిగా, వాయకులచుట్టు తిరుగడము, నాకు సహించని పని. తలనొప్పికూడ. ఆయన ఢిల్లీనుండియో, హైదరాబాదు నుండియో, ఎప్పుడైన ఇల్లూరికి వచ్చినచో ఒంటిగాపోయి, కనబడి, మాట్లాడివచ్చే అలవాటు పెట్టుకొనియుంటిని. కాని, యింత స్వల్పవ్యవధిలో, కాలము కాలాహియై కన్నెట్టజేసి కస్సుమని కాటువేయ బుసకొట్టుతుందని కలలో గూడ తలపలేదు ఓడిపోయిన తరువాత వాలుగైదు నెలలకు (శ్రీ సంజీవరెడ్డిగారు ఇల్లూరికి వచ్చినట్లు తెలుసుకొని అక్కడకు పోయి ఎదటబడినాను. అంతే! ముఖము మాడ్చి, 'ఏమయ్యా! నీకు పనిలేదా! ఏదో! ఆరునెలల కొకసారి వ్యవసాయము పనులను చూచుకొనుటకు ఉందూరికి వస్తే ఇక్కడ నిమ్మలము కానియ్యరే!' అని కోపముతో కసరుకున్నారు. ఇక నేనేమి చేసేది! అవమానముతో బాధపడుతూ మారుమాట్లాడక ఊరు చేరుకొన్నాను. తరువాత ఆరు నెలలకు, మరలఇల్లూరులో మకాం వేసినారు. ఈ సంగతి తెలిసిన, నా శ్రేయోభిలాషులైన మిత్రులు 'ఇవి రాజకీయాలు, తిక్కపాపన్నా! ఎప్పుడో! ఏదో! అన్నాడని ముడుచుక కూర్చుంటే. ఎవరు పిలిచి పీటవేయరు. అప్పటి ఆయన మనస్తత్వము (Mood) ఎట్లుండినదో! అంతగా అభిమానించినవాడు ఇంతగా అభిజాపిస్తాడా! ఈసారిపోయి రమ్మ'ని బలవంతము చేసినారు, 'ఏమైతే అది కానిండు. నేను పొయ్యేది లేదు' అని ఎంత మొండికేసుకొన్నను,

'బలవంతము మాఘస్నానము' అన్నట్లు వారు పట్టుదలతో పయనముచేసి, సాగనంపితే, అయిష్టముగనే బయలుదేరినాము.

నేను పోయిన పదినిమిషాలకే. భోజనానికి సిద్ధమై నారు. అప్పటికి నేనింకా శ్రీ రెడ్డిగారిని చూడలేదు. ఆయన నచ్చిన భావమరది శ్రీ రామచంద్రారెడ్డిగారు, అప్పటి కలెక్టరు, నన్ను బలవంతము జేయుటవలన, విధిలేక కీడును శంకిస్తూనే భోజనముముందు కూర్చున్నాను. కూర్చున్నానే కాని గుండెలో గుబులు రగులుచునే యుండెను, ఉన్నకొద్దిమంది ముఖ్యాతిథులు వచ్చి అట్టహాసముగ ఆసీనులై తినుటకు ఉపక్రమించినారు. భయముతో నేను వేసుకొన్న తొలికబళము గళము దాటకముందే నా గుండెలో ఉరుమని పిడుగు పడినది. దిగ్భ్రాంతితో తినేది ఆపి, ఆయనవైపు చూచినాను. కనులలో నెత్తురుగ్రక్కే ఎఱ్ఱని జీరలు నన్ను జూచి గురిమన్నవి, చేతిలోని మలికబళము సరిగ్గిన జారి క్రింద పడిపోయినది. 'నేను వచ్చేది నీకెట్లు తెలుసునయ్యా! చిదంబరరెడ్డి చెప్పినాడా! ఆతనికి నీకు పనియేమి లేదా! అనవసరముగ రావద్దని చెప్పినా వినవెందుకు?' అని గర్జించి నాడు. 'వీడు కూడు తింటున్నాడు. ఓడ ఏమి మునిగి పోలేదు. అయిపోవువరకైనా ఓర్పు వహిస్తాము,' అను 'విచక్షణావివేకములు,' సభ్యతా సంస్కారాలు' అంతటి అత్యున్నత పదవి పీఠాధిగతుడైన ప్రభుపుకు లేకపోవడము,

ఆయనకుగాదు. ఆయన ఏలే దేశానికి, ఆదేశప్రజలకు 'తీరని తఅవంపు,' 'మాయని మచ్చ,' నేను అభిమాన ధనుడనన్న కఠోర సత్యము ఆయనకు తెలియనిది కాదు. అధికార లవాంకార, అంధకారము, మనోనేత్రమునే కప్పుకొన్నప్పుడు చర్మచక్షువులకు ఇంకేమి కనబడుతుంది? పక్కన ఉన్నవారు వారించినా - లెక్కచేయకుండ - తక్షణము లేచి, ఎంగిలిచేయి కడుగుకొని, బయటికి వచ్చి కాలినడకతో, కల్లూరుచేరి, బస్సులో ఊరు చేరుకొన్నాను, ఇంకను ఇట్టి సంఘటనలు ఎన్నో జరిగినవి ఇక్కడ స్థలాభావమువలన చెప్పలేక పోవుచున్నాను నా రాజకీయ 'జీవితానుభవము' లను గ్రంథములో సమస్త విషయాలు సవిస్తరముగ పొందు పరచినాను, భగవంతుడు చల్లగచూస్తే దానిని వెలుగులోనికి తెచ్చుటకు ప్రయత్నిస్తాను. ఐతే. అంతటితో ఆయనతోడి, సంబధబంధాలు తెంచుకోలేదు. రాజకీయానుభవములో తల నెరసిన పెద్దల సలహా పరికారము నా మనసును కొంత మార్చుకొన్నాను. ఈ వ్యవధిలో నేను వ్రాసిన, 'అంబ, అను కావ్యమును శ్రీ సంజీవరెడ్డిగారి ఇష్టదేవతామూర్తియైన శ్రీమద్వేంకటనాథునకు అంకితమిస్తూ, 'స్వామీ నీకు వా కావ్యము అంకిత మిచ్చినందులకు. ఎట్టి ప్రతిఫలము కోరకుండ కేవలము పరప్రయోజనమునే, అర్థించుచున్నాను, ఎట్లనగా 'నీతి నియమాలు ఆదర్శాలుగా' 'మానవతా ధర్మాను సారము,' ప్రజారంజకముగ, దేశాన్ని పాలించు ప్రభువు

ప్రజలకు తండ్రివంటివాడు. మా సంజీవరెడ్డి ఆజేయ రాజకీయ ప్రజ్ఞాపాటవ ధురీణుడై, మా ఆంధ్రదేశమును ఏలుచున్నాడు. దేశసౌభాగ్యానికి మూలస్తంభాలైన కర్షక, కార్మిక, శ్రామిక, సైనికాది సమస్తవర్గ ప్రజానీక గృహాంగణాలు నిచ్చకళ్యాణము పచ్చతోరణములుగ, వారి హృదయపద్మాలను, మానవతావిశ్వామృత ప్రవంతీప్లావితములనొనరించి, మాతృదేశ ప్రేమ, త్యాగ, భక్తి, విశ్వాసాదిసద్గుణసంతత సంఫల్ల స్వచ్ఛశోభాసుందర సుమవనములుగ వెలయించి, ప్రభువైన శ్రీ సంజీవరెడ్డికి, దేశాన్ని అభ్యుదయ పథములో నడుపుటకు తగిన, 'ఆత్మశక్తిని' ప్రసాదించుము' అని ప్రార్థించినానే కాని అందరి మాదిరి నా స్వార్థముకోసము ప్రార్థించలేదు. 'ఔనులే ఈ రూపాయన్నై శ్రీ సంజీవరెడ్డి హృదయమును ఆకట్టుకొనుటకు వేసిన, సరిక్రొత్త ఎత్తుగడ ఇది' అని పాఠకులు ఎత్తిపొడుస్తారేమో! ఎత్తులు జిత్తులు నైజాన్నే ఖాయిమో! 'వాది ఒకటే మాట' 'ఒకటే బాట' అన్నట్లు నేను ఈ 'అంబ' కావ్యమును రచించి వేంకటేశ్వరునకు అంకిత మిచ్చినట్లు కాని, అందులో, ఆయన విషయము ప్రస్తావించినట్లు కాని ఆయనకు తెలుపవలసిన అవసరము నాకు కలుగలేదు, గాఢసము లేక చిక్కన, జరాకృశమైన, ఇంకేమైనా, తుదకు చచ్చిపోయినా, ఆత్మగౌరమును ప్రాణాలొడ్డి కాపాడుకొంటాను,

ఇంతలో 1968వ సంవత్సరములో భీకర కురుక్షేత్రము సంగ్రామముబోలు ప్రతిష్టాకరమైన 11వ స్థానము ఎన్నికల పోరాటము యావదాంధ్రదేశమును సంక్షోభింపజేసి, ఒక్కఊపు ఊపినది. వెనుకటి వైరాలు, బీరాలు విస్మరించి, శ్రీయుతులు సంజీవరెడ్డి సత్యవయ్యగారలు ఏకమై, శ్రీ బ్రహ్మానందరెడ్డి నాయకత్వమునై యుద్ధము ప్రకటించినారు. ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడైన శ్రీ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి ప్రభృతి ప్రముఖ యోధాగ్రేసరుల అండదండలతో శ్రీ బ్రహ్మానందరెడ్డికూడ దిక్కులు పిక్కటిల్ల రణభేరి మ్రోగించినారు. ఉభయ వర్గాలవారు ప్రదేశ్ కాంగ్రెస్ సభ్యుల పమీకరింప రథాలు కదలించినారు. ఇదే అదననుకొని నేను, గుత్తికోట కొండకొమ్మచ్చులమీద నిలబడి ఢిల్లీలో శ్రీ సంజీవరెడ్డి నివసించు సుందర మందిర కుడ్యాలు బీటలు వార, 'బ్రహ్మానందరెడ్డికి జై!' అని సమరదుందుభి మ్రోగించినాను. 'పాపాసాబు, నా అనంతపురము జిల్లా దుర్భేధ్య దుర్గ ద్వారాలు తెరచి, బ్రహ్మానందరెడ్డికి ప్రవేశము కల్పిస్తున్నా'డను వార్తనిన్న సంజీవరెడ్డి బాధాకులుడై, సమితి భవన శంకుస్థాపన నెపముతో గుత్తికి హుటాహుటిని పరుగెత్తి వచ్చి ఆయన ఆత్మీయ బంధువైన, శ్రీ తరిమెల రామచంద్రారెడ్డిగారిని నా దగ్గరకు పంపినాడు. ఆయన వచ్చి బలవంతము చేయగా, నేను, 'నా ఓటు శ్రీ బ్రహ్మానంద రెడ్డి నాయకత్వమునకు ఏనాడో తర్పించినాను. న్యాయ

ముగ శ్రీ సంజీవరెడ్డి. నా ఓటు అడుగరాదు, 'చేసిన సాయము కొట్టిన దెబ్బ' మరచిపోవునంతటి, అభిమానహీను డనుగాను. పోతే నీ యెదుటనే, మీ బావ, నన్ను అనరాని అంతంత మాటలు అనుచుండగా, 'అతనినేనా! మనము మాట్లాడవలసినది' అని ఒక్కమాట అనలేకపోతిని. ఈ దినము ఆయన పనుపున నీవు దూతగా నా దగ్గఱకు వచ్చినావు – నీకుగాకున్న ఆయనకైన అభిమానము అడ్డురావలసినది. 'తనువున విరిగిన యలుగులు, ననువునపుచ్చంగవచ్చునతినిష్ఠురతరమనమునాటినమాటలువిన మెన్నివుపాయములను వెడలునె యధిపా' అను విదురనీతి, సమస్త రాజనీతి పరిజ్ఞాన దురంధరుడైన శ్రీ సంజీవరెడ్డిగారి తలపునకు రాక పోవడము. సహజమే కావచ్చును. ఆయన విసరిన విషపూరిత వాగ్బాణాలతో హృదయానికి తగిలిన మానని గాయాలతో బాధపడు నాకెట్లు తలపునకు రాకుండును? అందువలన నా ఓటు ఎట్టి పరిస్థితులలోను, ఆయనకు ఇయ్యను. ఇట్టి హేయ అవకాశవాద రాజకీయ వ్యవహారము నా దరిదాపులకు గూడ రాజాలదు. నా అళ పెట్టుకోవలదని, నిర్మొగమోటముగ తెగజెప్పి పంపినాను. రాష్ట్ర ముఖ్యమంత్రిలుగ అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షులుగ వెలసిన సంజీవ ద్వయము, ఏకమై ఒక్కమ్మడి తలపడినా, అపార ప్రజానికాదరమే దురాభిమానము చూరగొన్న శ్రీ బ్రహ్మానంద

రెడ్డిగారు, నిస్స్వార్థ సేవాధర్మపరాయణులైన మాబోటి కార్యకర్తల సహాయసహకారాలతో బ్రహ్మాండమైన మెజార్టీ సాధించి విజయపతాకము ఎగురవైచినాడు.

అత్యల్ప మూగజీవమైన కపోతము, తన్ను జంపవచ్చిన క్రూర కిరాతకుని ఆకలిదీర్చ తన దేహమును ఆనందముతో అర్పించి, దేవసభా సుందర గోపుర శిఖరాగ్రాలపై 'మానవ వికాసకేతనము' ఎగురవేస్తే, ఎవరి రాజకీయ మాయాజాలానికి అఖిలాంధ్రదేశములోని అతిరథ మహారథా గ్రేసరులందరు, దద్దరిల్లుచుండిరో అట్టి శ్రీ సంజీవరెడ్డిగారి నాయకత్వమునకు వ్యతిరేకముగ పోరాడి తన అఖండ విజయానికి ప్రతిష్టాకర సామాన్యోపేత సహకారముగావించిన నన్ను, కడలేని కష్టాల పాలు చేయడము 'మానవవికాసంకేతముగా' గౌరవింపబడు బ్రహ్మానందరెడ్డి అంతటి మహోన్నాయకుని ప్రకృతికే విరుద్ధము. ఐనను, అందరిమాదిరి కాలవైపరీత్య ప్రభావానికి లోను గాకుండ నిశ్చలమైన ఆత్మవిశ్వాసముతో వ్యామోహపూరిత వాంఛలకు కళ్ళెముబిగించి, నాడు నేడు ఎంతటి అవాంతరాలు బాధించినా, యత్కించిత్తు బీటలువారని ఆత్మస్థైర్య ముతో శ్రీ బ్రహ్మానందరెడ్డిగారి నాయకత్వమునే నమ్మి కొన్నాను. భగవత్సంకల్పము లేనిదే గడ్డిపోచయు కదలదు కదా!

ఇక సమకాలీన రాజకీయ వ్యవహారాలలో ప్రస్తుత దేవాదాయ శాఖామాత్యులు శ్రీ పి. వి. చౌదరి నా ఆత్మీయ మిత్రివర్యులు. పగితి పగితిష్ఠాకర రాజకీయ రణరంగాలలో ఇద్దఱము ఏకాభిప్రాయముతో దుమికి విజయపతాక ఎగుర వైచిన వెనుకంజవేయని వీరయోధులము. సంక్లిష్ట రాజకీయ కష్టపరిస్థితులలో ఆయనకు తోడుగ ఉన్న వాడనే. మా స్నేహము పవిత్రాత్మీయతా పూరితానుబంధ బంధితమై నిస్స్వార్థ సేవాభావ సంఘటితమగుట అప్పుడు ఇప్పుడు చెక్కుచెదరకుండ ఒక్కటేరితిగ వున్నది. ఇంకెప్పుడు చెదరి పోదనే నా దృఢవిశ్వాసము. అయితే మారిన కాలప్రభావ ముతో నాకు దుష్టగ్రహాలు ఆయనకు అదృష్టగ్రహాలు తోడై నవి. నేను ఇప్పుడు ఎవ్వరికి అక్కఱకురాని సాధారణవ్యక్తిని. ఆయన అందరిని ఆకర్షించే రాష్ట్ర ప్రభుత్వ మంత్రివర్యులు. ఆయన మంత్రిగా ఆర్హులకు ఏమిసహాయము చేయుచున్నారో చెప్పడము కష్టము. కాని అసంఖ్యాక ప్రజానీక శ్రేయో నిదాన పదవీబాధ్యతలను, స్వార్థానికి బలిచేయలేదన్న కఠిన సత్యాన్ని అన్నిపార్టీల, వర్గాల ప్రజలు, నాయకులు అంగీక రిస్తారు. రాజకీయనాయకుల ప్రధానలక్షణములైన దుర్వ్యాస నాల విసునాపుగాలి శ్రీ పి వి చౌదరిని సోకలేదన్నచో అతిశయోక్తి కానేరదు.

ఆకర్షణీయ, దేవాదాయశాఖామాత్యులుగా, ఉన్నతపదవీ

భాధ్యతలను నిర్వహించు మా చౌదరిని 'అవినీతి కాలసర్పము, పడగవిప్పి, కరాళ గరళానలజ్వాలోగ్ర దంష్ట్రాగ్రముతో కస్సు మని కాటువేయ సాహసించలేకపోవడము ఆతని నీతి నియమాన్వితమైన పరిశుద్ధపాలనకు, అకళంకమైన నిజాయితీకి నిదర్శనము, ఎప్పుడైనా దైవము అనుకూలించి కాలము కలిసివస్తే ముఖ్యమంత్రియైనచో, ఎట్టి ఆకర్షణీయ ప్రలోభాలకు లొంగని ఏ విదోగ్రివాళక్తి ఆర్పలేని నిర్దిదగ్రి నీతినియమాలతో చారిత్రాత్మ కాదర్శజీవితమును మలచుకోగలడని ఆశించుచున్నాను. అంతటి 'ఆత్మళక్తి' ఆయనకు భగవంతుడు ప్రసాదించుగాక యని ప్రార్థించుచున్నాను.

ఇంకేమున్నది, కథముగిసినది, పాపాస్పాపెబుకు రోషము, ఆవేళము ఏక్కువ. ఆలోచన, అవగాహన తక్కువ. నాయకుల మాటలను, సలహాలను ఖాతరుచేయకుండ వచ్చిన అవళాళములు అన్నింటిని చేజేతుల జాగవిడుచుకొన్నాడను 'కిం వదంతి' చాలపాగ్రింకాలలో బహుళపగ్రచారములో ఉన్నది. ఈ అపవాదును తొలగించుకొనుటకు 'నా రాజకీయ జీవితానుభవములు' అను గగ్రింథమును రచించినాను. ఐతే అది అద్యతనభావిలో వెలుగుముఖము చూచు భాగ్యానికి నోచుకోలేదని నిర్ధరించుకొన్నపిదప అందులోని ఒండు రెండు సందర్భాలను సంగగ్రహించి 'అవేదనా నివేదన' అను శీర్షికతో ఈ

శతకముతోపాటు ప్రచురించితిని. నా యీ సాహసమును పెద్దలు హర్షించినా, గర్హించినా నాకు లెక్కలేదు. ఇందు లోని పద్యత్రయము సత్యమేయని గుండెపై చేయివైచుకొని చెప్పగలను. ఇందుకు విజ్ఞలోకము హర్షిస్తుందనే నా విశ్వాసము.

ఎందరో మహానుభావులు, అందరికి వందనము లొనరించి ఇందులో పొరపాటేమైనవున్న క్షమిస్తారని తలించుచున్నాను. ఈగ్రంథ ముద్రణమునకు కొంత ఆర్థిక సహాయము గావించిన జనాబ్ అల్లాబక్షుకు (కోట గుత్తి) కృతజ్ఞతలు తెలియజేస్తూ అతనిని దీర్ఘాయురారోగ్య భాగ్యములొసగి కాపాడవలయు నని భగవంతుని ప్రార్థించుచున్నాను. ఈ గ్రంథమును సత్వర ముగ సుందరముగ ముద్రించి ఇచ్చిన శ్రీ విశ్వనాథ పవర్ ప్రెస్సు యజమానికి, ఉద్యోగులకు వందనములు, అభినందన ములు తెలియజేయుచున్నాడ.

ఇట్లు బుధవిధేయుడు

వి. పాపాసాహెబ్



పాపసాబుమాట పైడిమూట

ఆ॥వె॥ ఆశలేనినరున కాశయమే సున్న
ఆశయమ్మలేక అబ్బు గుటే
ససియు ఫలము విత్తు పసనెదుగు విధాన
పాపసాబుమూట పైడిమూట. ౧

ఆ॥వె॥ ఉన్నదున్నయట్టు లన్న గుర్తిద్దుఱమును
బొంకులాడ నబ్బిపోవు నరుడు
మందుహితవె తిండి చందము రోగికి
పాపసాబుమూట పైడిమూట. ౨

ఆ॥వె॥ మంచిగోరు భార్య వంచించి తలబిడి
సాన బట్టి కలచు సానిగొఱుచు
ఱచ్చు గేదె నమ్మి ఎనుబోతు గొన్నట్లు
పాపసాబుమూట పైడిమూట. ౩

ఆ॥వె॥ ఒకటి పాడి కలుగకున్న అన్యాయము
సర్వమంచు బలుక జనునె! ఊర
నొక్క లంజయున్న ఊరంత లంజలా!
పాపసాబుమూట పైడిమూట. ౪

ఆ॥వె॥ చూచు కాంతనెదురు చూచు హితునిదోచి
ఈనడించు నహితు కోనమేగు
కంపు ఇంటియాలు ఇంపుపో వెలయాలు
పాపసాబుమూట పైడిమూట. ౫

ఆ॥వె॥ పరుని కాయకష్ట ఫలముపై యాధార
పడుటకన్న మేలు పుడమి భార్య
బసివిరాలఁజేసి బ్రతుకుట భావింప
పాపసొమ్ముమాట పైడిమూట. ౬

ఆ॥వె॥ సీత ఎత్తిపొడిచె శ్రీరాము పురుషాక్ష
తిని ధరించి వట్టి స్త్రీ యటంచు
కార్య సాధనమున గడుసుదనము పని,
పావసొబుమాట పైడిమూట. ౭

ఆ॥వె॥ ఉన్నవాడు పెట్టు ఉన్నవానికె కొని
పోయి, పేదకిడదు ముద్దబువ్వ
నిండు కడతి నీరు నింపవా నదులెల్లి
పాపసొబుమాట పైడిమూట. ౮

ఆ॥వె॥ మఁదిసొమ్ముఁ గుడుచు పఁడిదగ్గఱ డబ్బు
ఱన్న నాయకత్వ మొదవు నెళ్ళడొ!
డబ్బులేని మొగము గబ్బు మొగమ్మురా!
పాపసొబుమాట పైడిమూట. ౯

ఆ॥వె॥ చెల్లుకాడు ఏమి చెప్పిన నది బలి
కొట్టుచుందురి జనుల; గూనివాడు
చెఱువనంగ, చీకు చేపలన్నట్టుల
పాపసొబుమాట పైడిమూట. ౧౦

ఆ॥వె॥ అనఘుఁ దీనుదాక స్వార్థము ఉపయోగ
బెట్టుకొని తదుపరి విడుచు కూళ
తెల్లవారినాక మల్లెపూ గతియేమి
పాపసాబుమాట పైడిమూట. ౧౧

ఆ॥వె॥ పతి గతింప సతికి గతి లేదనుచు వేద
మాడె నాడు, నాడె వ్యాసమూర్తి
పాత్రిమెరిగి యనుజు ఱేకాలి ఫలియింప
ఱేసి బుద్ధిజెప్పె చెత్త శ్రుతికి ౧౨

ఆ॥వె॥ శాసనాధికార ఖాసురుడయ్యు వం
చింపఁ బ్రిజల సాహసించు ఱేఁడు
కన నహల్యకొఱకు గడ్డికొరికె వజ్రి
పాపసాబుమాట పైడిమూట. ౧౩

ఆ॥వె॥ పుణ్య మానవులకు మోహనాంగుల కయ్య
కఁపి పత్కరించునంట వజ్రి
స్వర్గమందు నిట్టి సత్కార మొందిన
ఘనుని బ్రిదుకె సార్థకమట సాబు! ౧౪

ఆ॥వె॥ ముజ్జగాలు నేలు మొనగాడు దేవేంద్రు
డిట్టి కార్పు వృత్తి కెట్లు లొంగె
పెద్దపదవి ఖావ మెద్దియో! ఎరుగము
పావసాబుమాట పైడిమూట. ౧౫

ఆ॥వె॥ ఏమిలేని కందు రీగలతెచ్చెు స్వ
రాధినాథు ప్రభుత! ఆరుగ దరికి
దద్దులెగయఁ గుట్టు వద్దురా! యీఖాధ
పాపసాబుమూట వైడిమూట. ౧౬

ఆ॥వె॥ తాగ్రిగుబోతులకు పరస్త్రీ పరిష్వంగ
రంగ దాళవచ్చు రాయతతికి
ఈర్ష్య లాలవాలమనిరి స్వరాజ్యము
పాపసాబుమూట వైడిమూట. ౧౭

ఆ॥వె॥ మగని వేస్తగాడు తగ వాని యాలికి
మిండగాడు వేల్పు దుండగీడు
ఇట్టి యర్హతలకె ఇచ్చు విలువ వాడు
పాపసాబుమూట వైడిమూట. ౧౮

ఆ॥వె॥ అహి విధాన మిర్రింగు నాత్మీయ సముదాయ
మగ్నివలె దహించు నాశ్రీయమ్మ్మి
చింతగతి కృశింపజేయు హితైషుల
పాపసాబుమూట వైడిమూట. ౧౯

ఆ॥వె॥ 'కప్ప యెలుగు శాము' కథని నమ్మించి మో
సమ్మ్మజేసి నాశనమ్మ్మజేయు
కూళ కానఁబుట్టె గుల్లలు వైనిండ
పాపసాబుమూట వైడిమూట. ౨౦

ఆ వెఁ మేడిపఁడువోలె మినమినలాడును
పైన అతని మనసు; పైనమెరిగి
చీల్చిచూడ దోహ చింతలు పురుగుల
ఔరుపగిది నెగయు పైకిసాబు. ౨౧

ఆఁవెఁ తిట్టువానిఁ జేరదీసి గౌరవమిచ్చు
పొరుషాత్మ గెడప పన్ను మిచ్చు
భక్తి గొలుచువాని బ్రదుకులో నిడుచిచ్చు
పాపసాబుమూట పైడిమూట. ౨౨

ఆఁవెఁ మందిపియ్యఁ దినుచు మైనిండ బురదను
మెత్తుకున్న పంది మెచ్చుకొనును
పట్టిగడిమేసి పాటుబడెడు నంది
కోపమెసగ కసరుకొనును సాబు. ౨౩

ఆఁవెఁ నిరత నిష్కళంక నిస్వార్థ సేవేచ్ఛ
నసువు లప్పగించు ననుచరత్వ
మతని భావమందు వ్యర్థమనర్థము
పాపసాబుమూట పైడిమూట. ౨౪

ఆఁవెఁ కలుకు వెన్నుపోటు అరిది తిరుగుబాటు
బకము జపము, తాఁచుపాము తపము
నేటి ఘనులుమెచ్చు మేటి యవ్వాతలయ్యో
పాపసాబుమూట పైడిమూట. ౨౫

ఆ॥వె॥ డబ్బు గూర్చువాడు గబ్బుముండల కొగి
లింత దార్చువాడు లీలలేష
ములను మార్చువాడు అల వజ్రికాప్తుఁడు
పాపసాబుమూట పైడిమూట. ౨౬

ఆ॥వె॥ వజ్రి త్రిభువనాధి పత్యము ముసుగులో
దాచుకొనియె నిన్ని తప్పిదములఁ
అంకు నేర్చినమ్మ బొంక నేర్వకయున్నె
పాపసాబుమూట పైడిమూట. ౨౭

ఆ॥వె॥ కోడి పౌరుషమ్మ కుక్క విశ్వాసము
ఫలధరామ్రి నమ్రి భావగరిమ
ఆవుపేగ్రిమ వేద త్యాగమ్ముఁ జేదయ్యె
మన స్వతంత్ర భరత మహిని సాబు. ౨౮

ఆ॥వె॥ పిడికెడైనఁ జాలు పీగ్రితి బెట్టునదేల
రాజ్యమైన పీగ్రితి రహితమైన
తృప్తితీర శబరి యొంగిలిపండ్లు (శ్రీ)
రామచంద్రిబోలు స్వామి తినడె. ౨౯

ఆ॥వె॥ ప్రాణములను బోనె పాదపరాగ సం
స్పర్శమాత్రమునఁనె బండకట్టి
రామచంద్రిబోలు స్వామియున్నె యుర్వి
పాపసాబుమూట పైడిమూట. ౩౦

ఆ॥వె॥ తండ్రిమాట నిలప ఉండాగిని యడవిలో
కాపురమ్ముజేసె కాంతతోడ
మహిని రాముబోలమాయకు లున్నారె
పాపసాబుమాట పెడిమూట. ౩౧

ఆ॥వె॥ త్రిభువనాధిపత్య విభవ మనుభవించు
అసురవిభుడు సీత నపహరింప
వేడ్పె రామచంద్రు డెలుగెత్తి పాపము!
ఎంత ప్రేమమూర్తి యితడు సాటు. ౩౨

ఆ॥వె॥ రామచంద్రుడేడ్వ ప్రకృతి వికృతులోగిం
జింతజేసె కనులు చెమ్మగిల్లి
కొండలెల్ల జాలి గుండెలై కరగెను
ఏమి చిత్రమయ్య యీ చరిత్ర. ౩౩

ఆ॥వె॥ ఆశ్రయమ్మొసంగి అనిల నందనునకు
అభయమిచ్చె అర్యమాత్మజునకు
ఉభయ తారకముగ అభిమానధనుడైన
వ్రజితనయుఁ బంపె స్వర్గమునకు. ౩౪

ఆ॥వె॥ అడ్డుతగిలి రావణాసురునకు గ్రిద్ద
నేలఁగూలెఁ గొండవోలె ముక్కు
మొగమెరుంగనట్టి మూగ పక్షులకై
శ్రీరామునందు నెంత ప్రేమ సాటు. ౩౫

ఆ॥వె॥ సేన కోతిమూక, సేనాని భల్లూక
రాజు ఆయుధాలు పాయి అప్ప
కట్టె కంప నడిచి కధలె కదనమున
కెంత చోద్యమో! యిదెల్ల సాబు. ౩౬

ఆ॥వె॥ తోరివనిచ్చె సాగరుడు, గుండ్లు బెండ్లయి
తేలె కూరిర రాతసాళి తూలె
రావణుడు పరిపంచ రాజ్య విదారిణుం
డొక్క కోలదెబ్బ నుర్విగూలె. ౩౭

ఆ॥వె॥ ఆళియాళుడఖిభయాన సమర్పించె
చెక్కు చెదరకుండ సీత; లోక
మాత లోకజనకు మనసులో ఐక్యమై
పోయె లోక మెల్ల బొంగిపోవ. ౩౮

ఆ॥వె॥ ఊడిపడెనె నభమునుండి శ్రీరాముడు
నరుడుగాక, యతని న్యాయబుద్ధి
దివ్యమగుట దేవదేవుడయ్యె ధరిత్రి
పాపసాబుమాట పైడిమూట. ౩౯

ఆ॥వె॥ భీష్ముఁ బెద్దజేసి బీభత్సమెక్కించి పూ
జించె నతని పంచజేరి గుర్తి
లోక మెల్లఁ దొల్లి లోగుపైటుంగక
పాపసాబుమాట పైడిమూట. ౪౦

ఆ॥వె॥ పాప మేకవస్త్ర౦ బాంచాలి సభకీడ్చి
వలువలూడ్చి భంగపఱచునాడు
తగదటంచు పాని దండింపలేని, ఆ
పెద్ద పెత్తనమ్ము విధి యొఱుంగు. ౪౧

ఆ॥వె॥ తగవు జెప్పలేదు తగవు౦ దీర్చగలేదు
స్థానమియ్యలేదు తగవరులకు
రగులజేసి పగలు తగుఅబెట్టె ధరిత్రి
పాపసాబుమాట పైడిమూట. ౪౨

ఆ॥వె॥ ద్రోణ భీష్ము లిద్దఱును, మాకు వలదని
అని౦ దొలంగియున్న అంతలగునె
కొడుకులను గనియును గొడ్రాలదెట్లాను
భారతా౦బ యపుడు పాపసాబు. ౪౩

ఆ॥వె॥ ద్రోణుడేమి గొప్ప! తొలి హీనకులుడని
నెట్టె నేకలవ్య నిర్దయాత్మ
గురువుగాగ ద్రోణు౦ గొలిచి పరోక్షాన
విద్యభవునిమి౦చి వెలిగె నతడు. ౪౪

ఆ॥వె॥ గురవునంచు వాని గురుదక్షిణ నడిగె
లజ్జలేక గురుని మ౦జగాలు
పూనుగురియ హర్షమున౦ గోసి కుడిచేయి
బొటనవేలు గురువుముందు బెట్టె. ౪౫

ఆ॥వె॥ ఎంత త్యాగమది దిగంత విశ్రాంతమై
బలి దధీచి శిబులు తలలువంచ
ఏకలవ్యకీర్తి ఏపారె దుర్నిరీ
క్ష్య పరిభావ వైభవ ప్రశస్తి. ౪౬

ఆ॥వె॥ హీను డెవ్వడయ్య! ఏకలవ్యుడ! దోణు
డా! యిలా తలాన బోయజాడె
విశ్వదాత మరియు విశ్వ విజేతయు
పాపసాబుమాట పైడిమూట. ౪౭

ఆ॥వె॥ పాండవాగ్రజాహి పరమ దేవదోహి
పరిజ నతించు ధర్మరాజటంచు
పాప కేమి తెలియు! పాముతో ఆటాడు
పాపసాబుమాట పైడిమూట. ౪౮

ఆ॥వె॥ త్యాగిబోతులైన చార జూదమ్మ్లలో
నింతవరకునొడ్డ డెవ్వ డొక్క
కుంతికొడుకు తప్ప ఎంత ధర్మాత్ముడో!
పాపసాబుమాట పైడిమూట. ౪౯

ఆ॥వె॥ గురువు దోణుఁజంపఁ గూసె నబద్ధాలు
జాత చావుగోరె దూతయగుచు
ఎంత స్వార్థమో! అదెంత దురాశయో
పాపసాబుమాట పైడిమూట. ౫౦

ఆ॥వె॥ పాశ్చాత్య రాజ్యకాంక్ష పూజ్య భారతమాత
జొమ్ముఁజీల్చి కాశివె రుధిరమతడు
ఉన్నె యింతకన్న ఉగ్ర రాక్షసవృత్తి
పాపసాధుమాట పైడిమూట. ౪౧

ఆ॥వె॥ పిలుతురేల యతని 'ఖిల వజాత విరోధి'
'ధర్మరా' జటంచు కర్మమొంద
నా మనస్సుకేమొ గోముఖవ్యాఘ్రిమే
పాపసాబుమాట పైడిమూట. ౪౨

ఆ॥వె॥ విజయుడైన క్రీడి వేడి ముందిడుకొని
శాతఁజంపె బాణ ఘాతములను
సాగ్గకం బదెట్టు అతనికి విజయాఖ్య!
పాపసాబుమాట పైడిమూట. ౪౩

ఆ॥వె॥ భారతోర్వియందు వీరాధి వీరుడు
అర్కజుండు తప్ప అన్యుడెవడు!
విజయువంటివారు వేవురు ఉద్దియా!
పాపసాబుమాట పైడిమూట. ౪౪

ఆ॥వె॥ అభ్యుదయపథాన అరుగు ధీరునివెన్క
ఆడిపోయుచుందు స్వార్థపరులు
కొండజూచి మొరుగు కుక్క గూడెల్లిదాఁ
పాపసాబుమాట పైడిమూట. ౪౫

ఆ॥వె॥ వజ్రికక్తిఁబోసి పర్రిజకిచ్చె గాంధిజీ
'ఓటు' వారిచేత నొప్పె నదియు
పిచ్చివానిచేతి పెద్ద గుండార్రియిప్లై
పాపసాబుమాట పెడిమూట. ౫౬

ఆ॥వె॥ లోకమం దొకయతి లోకతేజము నించె
గాంధి; యతని నరుడు కానగలడె
నక్క యేడచూడ నాగలోకంబేడ!
పాపసాబుమాట పైశిమూట. ౫౭

ఆ॥వె॥ స్వర్గమందులేవు స్వాతంత్ర్య సహాజీవ
న సమశాదులట్టి నాకమందు
గాంధి దేవుడెట్లు కాపురమున్నాడో!
పాపసాబుమాట పైడిమూట. ౫౮

ఆ॥వె॥ అవని పతుల కొలువు ఆదాయకరమును
కర మపాయకరము కడఖి వర్త
కమ్మ్మె ఎంత లాభకరమె! అంత చెఱుపు
పాపసాబుమాట పైడిమూట. ౫౯

ఆ॥వె॥ కృత మెరుంగనట్టి ఘనిగొల్చెడు జంటు
కుండు నొక్కనాడు గండమవని
అగ్ని నెన్ని యేడు అర్చసల్పివను పూ
జారి యందుబడిన చావడట్లై. ౬౦

ఆ॥వె॥ ఓర్పు, కలచ నంగలార్పుల నప్పటి
కవల మేలుకఱుగు వమవస నిసి
పోయి, రాదె సిండు పున్నమ పదపడి
పాపసాబుమాట పైడిమూట. ౬౧

ఆ॥వె॥ సొట్ట కుక్కతోక పుట్టుకతో మధ్యం
జిక్కఱిడదదెట్లు, జన్మతోడ
చెడ్డయైనవాడు శిఱుణం గుదురునా!
పాపసాబుమాట పైడిమూట. ౬౨

ఆ॥వె॥ గడన కత్తె బిగ్గ కౌగిళ్ళం జిక్కిన
వాడు తెలివిగనుట బద్దు; తేనెం
జిక్కుకొన్న యీగ చేరునా బయలును
పాపసాబుమాట పైడిమూట. ౬౩

ఆ॥వె॥ వాజి బక్కదైన ఆజిం బనికివచు)
గండుదైననేమి గార్దభమ్ము
పేదయైనం జదువు విప్రుడు శ్రుతిమాల
పాపసాబుమాట పైడిమూట. ౬౪

ఆ॥వె॥ ఆప్త మిత్రుజూడ అరుగుట యెప్పైనం
బోవ మాటిమాటి కేవపడును,
క్రొత్త వింత పాత రోత నా వినమేమిః
పాపసాబుమాట పైడిమూట. ౬౫

ఆ॥వె॥ బధిరుఁజేయు మనిషి నధికార; మర్థము
చీకుఁజేయు మూగ జేయు రమణి
కూడ మూఁడు వట్టి గొట్టని కోడెయా
పాపసాబుమాట పైడిమూట. ౬౬

ఆ॥వె॥ దయనుజూపు జేసి దద్దమ్మ్మాయని, కూ్రిరు
డని స్థితాత్మ్మఁ బ్రజలు అందు్రి, తేలు
కుట్ట; కుట్టకున్న కుమ్మ్మరి పురువగు
పాపసాబుమాట పైడిమూట. ౬౭

ఆ॥వె॥ లేమి యేచ; లేకి స్వామిఁదిట్టిన వాత
డేమిసేయు? పొ్రిద్దుదేమి తప్పు
గబ్బిలముకు పవలు కనులు కన్పడకున్న
పాపసాబుమాట పైడిమూట. ౬౮

ఆ॥వె॥ లేకికొఱకు విడువ జే డుర్వి నందలి
పొ్రిజగతేమి? గబ్బిలమ్మ్మకొఱకు
పొ్రిద్దు పొడువకున్న లోకము గతియేమి?
పాపసాబుమాట పైడిమూట. ౬౯

ఆ॥వె॥ తురక కేమితెలియుఁ బరమ వేదార్థ ము
టంచు నెత్తిపొడుతు రవని సురులు
కనఁ గబీరు తురకగాకేమి గరకయా!
పాపసాబుమాట పైడిమూట. ౭౦

ఆ॥వె॥ మృగచయమ్ము మెక్కు మృగ పతిత్వముకంచె
చీమ బ్రిదుకుమేలు స్వీయజనుల
వేదనోర్లు గొట్టి విభవమ్మునం గాంచు
సార్వభౌముకంచె సాదు మేలు. ౭౧

ఆ॥వె॥ ఎంత ఆధికుడైన, నృపు డల్పునేని హ
సింపగూడ దుర్వులఁ జిక్కుకొన్న
సింహాము విడిపించె చిట్టెల్క యుక్తిగా
పాపసాబుమాట పైడిమూట. ౭౨

ఆ॥వె॥ నోటిపేద ఘనుడు కూటిపేదయు నగు
నంత మాత్రమువనె వ్యర్థుడగునె!
ఏమి పుట్టలోన ఏమి పాముండునో!
పాపసాబుమాట పైడిమూట. ౭౩

ఆ॥వె॥ విడుపుతేని లోభి విత్తము నాశింప
డుర్వి నెవడుఁ! గడలి యుప్పునీరు
ఎవడఁ గోరు గోర్కిల వేటి జలముగాక
పాపసాబుమాటపైడిమూట. ౭౪

ఆ॥వె॥ ఇది రహస్యమంచు, పెచ్చరించి విడువ
చెప్పునపుడె మరొక స్నేహితునకు
ఊరక చెప్పివిడువ ఆఱుగునెపుడో! మది
పాపసాబుమాట పైడిమూట. ౭౫

ఆ॥వె॥ రాజ్యమేలు గొప్ప రాజైన కూటికే
కారు వేదయైన, గానీ గొంచుఁ
బోడు వెంటఁగాని పాడె యొక్కటి తప్ప
పాపసాబుమాట పైడిమూట. ౨౬

ఆ॥వె॥ ప్రభువుదయకు పేద పాత్రుడగుటకంపె
ఒప్పుఁ గొంత దూరముండు టవని
కాటికాపు; నిధుల కాపుకన్నను మేలు
పాపసాబుమాట పైడిమూట. ౨౭

ఆ॥వె॥ పలుక నలుకఁ బరుడు పరుషాలు మదినీవు
నొచ్చుకొన్న యటుల, నొచ్చుకొనును
నీవు పరునిఁజిట్ట నిది యెరుగుఁబె గొప్ప
పాపసాబుమాట పైడిమూట. ౨౮

ఆ॥వె॥ బయటబడును గొంటు, పండితుడా బెల్ల
నొక్క మాటలోన నొరపిడి నిడ
స్పష్టమగును ముచ్చె బంగారుజిగి డౌలు
పాపసాబుమాట పైడిమూట. ౨౯

ఆ॥వె॥ కటిక కష్టనితతిఁ గాగిన యప్పుడే
ప్రజ్వలించు ఘను ప్రభావ మవని
వహ్నిఁ బడిన యపుడె పరమళింపదె యూదు
పాపసాబుమాట పైడిమూట. ౩౦

ఆ॥వె॥ పర్రిజల స్వేదఫలముఁ బర్రిభువు భోగాలకు
పాడుసేయ నడుగువా డెవండు?
కంచె, చేనుమేయ కాపేమి సేయునో!
పాపసాబుమాట పైడిమూట. ౮౧

ఆ॥వె॥ తానుఁ దినక పరులకైనఁ బెట్టక కూర్చు
పాపిసొమ్ము పరులపాలు సుమ్ము
మక్షికములు గూర్చు మధువు పాధుతపాలు
పాపసాబుమాట పైడిమూట. ౮౨

ఆ॥వె॥ తెలుసుకొనగ అంత సులభముగాని, మ
హాత్ము గొంటనుచు దురాత్ముడాడు
తనకు అందనట్టి ద్రాక్షఫలము నక్క
వగరటన్న భాతి పాపసాబు ౮౩

ఆ॥వె॥ వదరపోతు నిచ్చ వాగును సర్వజ్ఞు
సరణి నపరిపూర్ణ శాస్త్రపటిమ
వెలితికుండ తొలుకు తొలుకునా! నెలికుండ
పాపసాబుమాట పైడిమూట. ౮౪

ఆ॥వె॥ ఇంటిలోనిరచ్చ లెక్కించి వీధికి
రచ్చఁదీర్చఁ జను గరాసు; ఉట్టి
కెక్కలేనివాడు ఎక్కునా! స్వర్గము?
పాపసాబుమాట పైడిమూట. ౮౫

ఆ॥వె॥ మట్టిపాత్ర కుజను మైత్రి యెంతత్వరగ
అతుకునంత త్వరగఁ జితుకు; సుజను
హితవు, కనకపాత్ర యతుకుట దుర్లభ
మతుకఁ జితికిపోవు టరుదు సాఁబు. ౮౬.

ఆ॥వె॥ దుక్కి చెద్దు కిడదు తొక్క రయిత; పుష్టి
మేత, దూల చెద్దు వాత వేయు
పస్తు కష్టజీవి మస్తు దాంభికునకు
పాపసాబుమాట పైడిమూట. ౮౭

ఆ॥వె॥ మతము పాపుపోదు మహితాత్మునకు నద్ది
లేనివాడు వాడు జ్ఞానియగును
కతలు పుట్టవేమి? మతము నిమ్నతమైన
పాపసాబుమాట పైడిమూట. ౮౮

ఆ॥వె॥ నాది నాదియనును; నరుడేది ఎవనిది?
ప్రకృతి వికృతి వళ మపార జగము
'నాను', పిడికిటఁగొను వరుకంత వళ్యమే
పాపసాబుమాట పైడిమూట. ౮౯

ఆ॥వె॥ వేంకటేశ్వరుండు, బీబినాంచారమ్మఁ
బెండ్లియాడి మత మభేదమనియె
హరి, ప్రమాణమైన వ్యర్థ వాదాలేల?
పాపసాబుమాట పైడిమూట. ౯౦

ఆ॥వె॥ కామ మొద్దు రాగ్ని గాల్చివేయు మహాత్ము
జీవితము నదెంత చేవకలది
కాని, యెరుగరట్టి గాధేయు గాథలు
పాపసాబుమాట పైడిమూట. ౯౦

ఆ॥వె॥ పంట వలతినమ్మి పాటుబడెడు రైతు
దయకితులకు బెట్టు తాను తినును
కోటివిద్యలైన కోండ్రకు ఉద్దియా
పాపసాబుమాట పైడిమూట. ౯౧

ఆ॥వె॥ బువ్వ మొద్దగాక బోధ, తుదార్తుల
ఖాధ తీరనట్టి వానగాక
ఎండిపోవు పైరు లెదుగునా ఉటుముల
పాపసాబుమాట పైడిమూట. ౯౨

ఆ॥వె॥ తనకువచ్చు ముప్పు గనక పరుల నేచ
గడగు జెడుగు; పాము పడగనీడ
గుర్రంగు కప్ప యూగ మిర్రంగబూనెడు ఖాతి
పాపసాబుమాట పైడిమూట. ౯౩

ఆ॥వె॥ కష్టములు సహింతుర్ర, ఘనులు పరార్థ ము
న్యాలను స్వార్థమేచు దులువ; అమ్ర
ఈజము పండి తినదె గుండార్రళ్ళ దెబ్బలు
పాపసాబుమాట పైడిమూట. ౯౪

ఆ॥వె॥ భూపుఁ డొక్కడూడ్చి మోకాళ్ళచిప్పలు
కాళి మరణమొందు కాంతఁబోవ
మడిసె తుదకు దిక్కుమాలిన యడవిలో
కల్లమున్న యటకె కంకి యేగు. ౯౬

ఆ॥వె॥ కలిగి బ్రిదుకువాని కడ కరుదెంచెద
రెల్ల బంధుగణము కొల్లలుగను
ముసరుకొనవె యీగమూక బెల్లముకడ
పాపసొబుమాట పైడిమూట. ౯౭

ఆ॥వె॥ పరులకొరకు కాను పస్తుండియైనఁ బ్ర
యోజనమ్ముగూర్చు నోలిఘనుడు
గడ్డిమేసి గోవు కమ్మని పాలీదె
పాపసొబుమాట పైడిమూట ౯౮

ఆ॥వె॥ కోరి గంజి రైతు కూర్చు దివ్యాన్న ము
న్యులకు నబ్ధ మబ్ధి యుప్పునీరు
కారి తేరిపియిచ్చు ప్రజకు కమ్మనినీరు
పాపసొబుమాట పైడిమూట. ౯౯

ఆ॥వె॥ కనులు లొట్టపోయి కడుపంటుకొని పోయి
బిచ్చగాడు ఆర్తి భిక్షమడుగ
వేర్లి దుల్చకున్న వేలు చందాలిచ్చె
దరధికారు లడుగ ధనులు సొబు. ౧౦౦

ఆ॥వె॥ బెత్తు బెట్టకున్న పిసినారి విత్తము
చిత్తము విడువఁగలదె చెఱకుగడను
గానుగ నిడకున్నఁ గారునా రసమిల
పాపసాబుమాట పైడిమూట. ౧౦౧

ఆ॥వె॥ పెద్ద గద్దెనెక్కి కిట్టువీగినఁ గూళ
వేద పఁడితునకు లేదు లోటు
చెట్టుక్రింద కరియు చెట్టుపై కపియుండు
పాపసాబుమాట పైడిమూటం ౧౦౨

ఆ॥ వె॥ యోగ్యు డున్నతపదమొంద నీర్ష్యాళ్వ
ఖాండములనువేయు వాని గెడప
పిల్లి శాపములకు పెరుగుట్లు తెగునట్లె
పాపసాబుమాట పైడిమూట. ౧౦౩

ఆ॥వె॥ అవని అర్థమునకు అందమునకు అధి
కారమునకు నెవడు కళ్ళేమేయు
వాడెపో! తపస్వి వాడెపొమ్ము మనస్వి
పాపసాబుమాట పైడిమూట. ౧౦౪

ఆ॥వె॥ విద్య యెంతయున్న విబుధుండు పాత్రుఁడే
కందుకొనగ జాల డర్హపదము
మల్లె పాత్రుఁడేక అల్లుకొనునె జోక
పాపసాబుమాట పైడిమూట. ౧౦౫

ఒక్కమాట

★

ఈపుస్తకం పూర్తికాక ఇంకా వెళ్ళిస్సుగా ఉండగానే శ్రీ టి. పాపాసాహెబ్‌గారు అకస్మికంగా కన్నుమూశారు. అయినా వారి ఆత్మశాంతి ఆశించిన ఆప్తులు శ్రీ జనాబ్ అల్లాబక్ష్‌గారు మొత్తం ఖర్చు భరించి ఈ గ్రంథాన్ని వెలుగులోకి తెచ్చారు. అందుకు వారెంతైనా అభినందనీయులు.

ఇటీవలనే అనంత సాహితి పాంచజన్య సాహితి. సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన కీ॥ శే॥ టి. పాపాసాహెబ్‌గారి సంస్మరణ సభలో, నా సూచన మన్నించిన పట్టణ సహృదయులు కొందరు మహాకవిపేర ఒక స్మారకనిధి ఏర్పాటుచేసి, ఏటేటా కవిసమ్మేళనాది సభలు జరుపాలనే దీక్ష తీసికొన్నారు. అచిరకాలంలోనే దీనికొక శాశ్వత రూపకల్పన చేయడం ద్వారా మా గుత్తి ఇతర ప్రాంతాలకు మార్గదర్శకంగా నిలుస్తుందని ఆశిస్తున్నాను.

మీవాడు

ఆశావాది ప్రకాశరావు

రాష్ట్ర సాహిత్య అకాడెమి కార్యవర్గ సభ్యుడు

BC

KABB112B219

BC

మహాకవి టి. పాపాసాహెబ్‌గారి ఇతర కావ్యములు:

అవధి, కన్నీటిచుక్కలు, శకుంతల, ప్రేమవిలాసము,
రాణీసంయుక్త, అంబ, సత్యాన్వేషణము ఇత్యాదులు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
శ్రీ టి. పాపాసాహెబ్ గారిని
'కవిగా' సన్మానించి గౌరవించినది

'అంబ' కావ్యమును ఆంధ్ర విశ్వవిద్యాలయము 'ఉభయ భాషాప్రవీణకు' పాఠ్యగ్రంథముగ నిర్ణయించి సత్కరించినది.

'అంబ', 'సత్యాన్వేషణ' కావ్యములను, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విద్యాశాఖ కొని తగు అమూల్యము చెల్లించి గౌరవించినది.

ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయసంస్థ శకుంతల, రాణీసంయుక్త అంబ, సత్యాన్వేషణ కావ్యములను గ్రంథాలయాలకు పఠనీయములుగ నిర్ణయించినది.

మనము ఫౌండేషన్ పుస్తకాల పరిశీలనాపట్టిక

పుస్తకం సంఖ్య	KHABBIR B819
పుస్తకం పేరు	[illegible]
తారీఖు	09 June 2025
ముందు అట్ట	Yes
వెనుక అట్ట	Yes
మొత్తం పేజీలు	51
పెద్ద సైజు పేజీలు	No
ఖాళీ పేజీలు	BG/G
లేని పేజీలు	No
తయారు చేసినది	Lavanya
పేజీలు విడదీసినది	Lavanya
స్కాన్ చేసినది	Anusha
పరీక్ష చేసినది	lakshmi
పేజీలు సరిచూసినది	
బైండింగు చేసినది	
ప్యాకింగు చేసినది	
పరిస్థితి	Good